విశాలాంధ్ర

శ్రీ పొట్టిశ్రీరాములు

నెల్లూరు జిల్లా

శనివారం 11 జనవరి, 2025. 4 పేజీలు



ఆల్ ఇండియా ట్రక్కింగ్ క్యాంపుకి శ్రీ వివేకా విద్యార్థి

విశాలాంధ్ర-కందుకూరు రూరల్: ఈనెల 16వ తేదీ కొండవడు లో ప్రారంభం కానున్న ఎన్ సి సి ఆల్ ఇండియా ట్రక్కింగ్ క్యాంపునకులి కందుకూరు ఆక్స్ ఫర్డ్ విధ్యాసంస్థల వారి శ్రీ వివేకా డిగ్రీ కాలేజ్‌లి తరుపున జడ శ్రావ్యలి ఎంపిక కావడం హర్షనీయమని విద్యా సంస్థల చైర్మన్ ఉన్నం భాస్కర రావు శుక్రవారం మీడియాకు తెలియజేశారు. 34ఎ ఆంధ్ర బెటాలియన్ నందు 9 కళాశాల నుండి ఒక్క అమ్మాయి ఎంపిక కాగా.. ఆ ఒక్కరూ శ్రీ వివేక డిగ్రీ కాలేజీ విద్యార్థి కావడం గర్వకారణంగా ఉందని కరస్పాండెంట్ బండి వెంకటేశ్వర్లు, డైరెక్టర్స్ జిబాల భాస్కర రావు, బి.నరేంద్ర బాబు,డిగ్రీ కాలేజీ ప్రిన్సిపాల్ అబ్బూరి వెంకటేశ్వర్లులు ఆ విద్యార్థి ను ప్రత్యేకంగా అభినం దించారు. ఎన్సిసి నిర్వహణకు ఇస్తున్న ప్రోత్సాహం రైఫిల్ ఫైరింగ్, ట్రక్కింగ్, డ్రిల్, తదితర పలు రంగాలలో శ్రీ వివేక విద్యార్థులు రాణిస్తున్నారని ఎన్సిసి కోచ్ వేణుగోపాలరెడ్డి అభిప్రాయం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో కళాశాల సిబ్బంది తదితర ఉపాధ్యాయులు, విద్యార్ధులు పాల్గొన్నారు.

జిల్లాస్థాయి పోటీలలో
మోడల్ స్కూల్ విద్యార్థిని ప్రతిభ

విశాలాంధ్ర -మర్రిపాడు: నెహ్రూ యువ కేంద్ర,నెల్లూరు వారు నిర్వహించిన జిల్లా స్థాయి పోటీలలో నందవరం ఆదర్శ పాఠశాలలో ఇంటర్ మొదటి సంవత్సరం చదువు తున్న జి.వెంగమ్మ పెయింటింగ్ కాంపిటేషన్‌లో ద్వితీయ స్థానం సాధించి ప్రైజ్ మనీ మరియు ప్రశంసా పత్రాన్ని అందు కుంది.జిల్లాస్థాయిలో ద్వితీయ స్థానం సాధించిన విద్యార్థినిని ప్రిన్సిపాల్ లక్ష్మీ నారాయణ,ఉపాధ్యాయులు తదితరులు అభినందించారు.

పేదలకు ఇళ్ల స్థలాలు ఇచ్చేంత వరకు పోరాటం

- సిపిఐ జిల్లా కార్యదర్శి దామా అంకయ్య

విశాలాంధ్ర బ్యూరో- నెల్లూరు : పేదలకు ఇళ్ల స్థలాలు ఇచ్చేంత వరకు సీపీఐ ఆంధ్రప్రదేశ్ వ్యవసాయం కార్మిక సంఘం ఆద్వర్యంలో పోరాటం చేస్తూనే ఉంటామని సీపీఐ నెల్లూరు జిల్లా సమితి కార్యదర్శి దామా అంకయ్య తెలిపారు. నెల్లూరు లో శుక్రవారం పేదలకు ఇళ్ల స్థలాలు ఇవ్వాలంటూ జిల్లా వ్యాప్తంగా తహశీల్దారు కార్యాలయం వద్ద సీపీఐ ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం ఆద్వర్యంలో అర్హులతో కలిసి వ్యక్తిగత అర్జీలను అందజేశారు.జిల్లా కలెక్టర్ కార్యాలయం ఎదుట అర్జీదారులతో కలిసి ధర్నా నిర్వహించారు.అర్జీదారులతో కలిసి వ్యక్తిగత అర్జీలను అధికారులకు అందజేశారు. ఈ సందర్భంగా దామా అంకయ్య మాట్లాడుతూ భారతదేశానికి స్వాతంత్రం వచ్చి ఏడు దశాబ్ధాలు గడిచిన పేదలు నివాసం ఉండేందుకు నేటికి ఇళ్ల స్థలాలకు పేదలు ప్రభుత్వ కార్యాలయాల చుట్టూ తిరగటం విచారకరం అన్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు పేదల ప్రజల ఆర్ధికాభివృద్ధికి జీవన స్థితిగతులు మార్చేందుకు చర్యలు తీసుకోవటంలో నానాటికివిఫలమవుతుందన్నారు. ఒకే ఇంటిలో నాలుగు ఐదు కుటుంబాలు కలిసి జీవనం సాగిస్తున్నారని ప్రభుత్వాలు ఆలోచన చేయటం లేదన్నారు.చంద్రబాబు నాయుడు ఎన్నికల ముందు అధికారం వచ్చిన తరువాత ఇచ్చిన మాట ప్రకారం గ్రామీణ ప్రాంతాల్లోని పేదలకు 3 సెంట్లు, పట్టణ ప్రాంతాల్లోని పేదలకు 2 సెంట్లు నివేశన స్థలం ఇచ్చి ఇంటి నిర్మాణం కోసం5 లక్షలు ఇచ్చి మాటను నిలబెట్టుకోవాలని డిమాండ్ చేశారు. చంద్రబాబు ఇచ్చిన మాటను గుర్తు చేసేందుకు గత నవంబర్ 18వ తేదీన గ్రామ వార్డు సచివాలయాల పరిధిలో నేడు అన్నీ తహశీల్దారు కార్యాలయ వద్ద అర్హులతో కలిసివ్యక్తిగత అర్జీలు ఇస్తున్నామన్నారు. పేదల ప్రజలకు నివేశన స్థలాలు ఇచ్చేంత వరకు పోరాటం చేస్తామని ఇచ్చిన మాటను నిలబెట్టుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఏఐటియుసి గౌరవ అధ్యక్షులు కే ఆంజనేయులు, జిల్లా భవన నిర్మాణ కార్మిక సంఘం కార్యదర్శిముక్తియార్,ఇన్సాఫ్ జిల్లా అధ్యక్షులు అజీజ్, బీవి నగర్ సిపిఐ శాఖ కార్యదర్శి సుబ్బరాయుడు,లతోపాటు మహిళలు తదితరులు పాల్గొన్నారు.

జగన్ స్విమ్స్ పర్యటన, క్షతగాత్రుల పరామర్శ అంశంపై
సంచలన విషయాలు బయటపెట్టిన మంత్రి

విశాలాంధ్ర బ్యూరో-నెల్లూరు ::మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి నెల్లూరు లో శుక్రవారం తన క్యాంపు ఆఫీస్ లోమీడియా సమావేశంలో మాట్లాడుతు పరామర్శ పరుతో జగన్ నిన్న దుష్టచతుష్టయ యాత్ర సాగించాడు.తిరుమల దేవస్థానాన్ని భ్రష్టుపట్టించిన నలుగురే నిన్న జగన్ తో ఉన్నారు.జగన్ అసుపత్రికి వెళ్లేసరికి ఆసుపత్రిలో 18 మందికి ఉన్నారు.జగన్ వెంట ఉన్న దుష్టచతుష్టయంలోని ఒకరు జగన్ కంటే ముందు ఆసుపత్రిలోపలికి వెళ్లారు ఆసుపత్రిలో బాధితులకు డబ్బుల కవర్లు ఇచ్చిచంద్రబాబు కు వ్యతిరేకంగా జగన్ వద్ద మాట్లాడమని చెప్పారు.తెలుగు దేశంపై, చంద్రబాబు నాయుడు పై వ్యతిరేకంగా చెప్పండని క్షతగాత్రులకు కవర్లుఇచ్చారు.దీనికి వైసీపీ నేతలకు సిగ్గుఅనిపించడం లేదా5 ఏళ్లు పాలనచేశారు. కానీ పరామర్శకు వెళ్లి ప్రభుత్వంపై సిఎంపై ఆరోపణలు చేయమని డబ్బుల కవర్లు ఇచ్చి వస్తారామీ దుష్ట చతుష్టయంలో ఒక సభ్యులు ఈ పనిచేశాడు.ఇంకా ఆ దుష్టచతుష్టయాన్ని పెట్టుకుని జగన్ ఇంకా ఊరేగుతున్నాడుఆసుపత్రిలో ఉన్న సిసి కెమేరాల్లో వైసీపీ నేతలు ఇచ్చిన తెల్లకవర్ల దృశ్యాలు రికార్డు అయ్యాయి.కవర్లు ఇచ్చి ముఖ్యమంత్రికి వ్యతిరేకంగా మాట్లాడమని చెప్పిన విషయాన్ని అక్కడ ఉన్న డాక్టర్లు, సిబ్బంది కూడా గుర్తించారుఏం జీవితాలు అయ్యా మీవి? ఈ మానవ సమాజంలో ఉండదగిన వాళ్లా మీరు?మృగాల మధ్య పెరగాల్సిన మీరుఇవాళ రాష్ట్ర ప్రజల కర్మగాలిసమాజంలో తిరుగుతున్నారు. ఓ పక్క చనిపోయిన వాళ్లుమరో పక్క క్షతగాత్రులు ఉంటే.ఆ శవాల మధ్య పేలాలు వేరుకున్నారు. జగన్ నిన్న తిరుమల నెయ్యి గురించి మాట్లాడారు.గత 5 ఏళ్ల పాలనలో అన్ని దేవాలయాల్లో తక్కువ క్వాలిటీ నాణ్యత వాడి ప్రసాదాలను అపవిత్రం చేశారు. నెయ్యి కల్తీ విషయాన్ని బయటపెట్టిందే మా ప్రభుత్వం దీనిపై జగన్ ఏం మాట్లాడుతాడు. ప్రసాదాలు, అన్న ప్రసాదాలు క్వాలిటీ ఎంత మెరుగుపరిచామో భక్తులను అడిగి జగన్ తెలుసుకోవాలి. భక్తుల మనోభావాలు కాపాడుతాం. సామాన్య భక్తులకు శ్రీవారిని చేరువ చేస్తాం.అన్నా మంత్రి ఆనం రామ నారాయణ రెడ్డి.

విక్రమ సింహపురి విశ్వవిద్యాలయంపై
అభియోగాలు అసత్యం: ఉపకులపతి

విశాలాంధ్ర బ్యూరో-నెల్లూరు: విక్రమ సింహపురి విశ్వవిద్యాలయం పై ఇటీవలి కాలంలో లేవనెత్తబడిన ఆరోపణలు పూర్తిగా నిరాధారమైనవని విశ్వవిద్యాలయ ఉన్నతాధిక ారులు స్పష్టం చేశారు. పరీక్షల నిర్వహణ, ఫలితాల ప్రకటన, సర్టిఫికెట్ల జారీ వంటి అంశాల్లో ఫలితాలను సకాలములో అందిసు న్నాము. ఎప్పుడైనా కొంత జాప్యం జరిగినప్పటికీ, అవి ఏ విద్యా సంస్థలోనైనా సహజమని, అవి వ్యవస్థాకృతమైన తప్పిదాలుగా చిత్రీకరించడం తగదని వారు వ్యాఖ్యానించారు. పరీక్షల విభాగంపై విమర్శలు తగవు: పరీక్షల విభాగంతగినసమయానుకూలతతో పని చేస్తోం దని, ఫలితాల ప్రకటనలో అవకతవకలు జరుగలేదని ఉపకులపతి ప్రొఫెసర్ విజయ భాస్కర్రావు స్పష్టం చేశారు. "పరీక్షల ఫలితాలను రెండుసార్లు విడుదల చేశారన్న ఆరోపణల్లో ఎలాంటి నిజం లేదు. కొన్ని ఫలితాల్లో జరిగిన సాంకేతిక సమస్యల వల్ల చిన్న సవరణలు చేయడం జరిగింది. అవి విద్యార్థుల ఫలితాలను ప్రభావితం చేయలేదని గమనించాలి. ఇది సాంకేతిక సమస్యల పరిష్కారానికి సంబంధించిన అంశం మాత్రమే," అని తెలిపారు.

మాల్ ప్రాక్టీస్‌పై కఠిన చర్యలు:

పరీక్షల నిర్వహణలో మాల్ ప్రాక్టీస్‌కు పాల్పడిన వారిపై ప్రత్యేక కమిటీ ద్వారా దర్యాప్తు జరుపుతున్నామని, ఎవరైనా తప్పు చేసినట్లుగా నిర్ధారణకు వస్తే, వారికి యూనివర్సిటీ రూల్స్ ప్రకారం తగిన శిక్షలు తప్పవని విశ్వవిద్యాలయం స్పష్టం చేసింది. "మాల్ ప్రాక్టీస్‌ను సహించేది లేదు. న్యాయబద్ధమైన విద్యా విధానాలను పాటించడంలో విశ్వవిద్యాలయం సంపూర్ణ నిబద్ధతతో ఉంది," అని ఉపకులపతి పేర్కొన్నారు.

విద్యార్థుల ప్రయోజనమే లక్ష్యం:

విద్యార్థుల ఫలితాల జాప్యం, సర్టిఫికెట్ల జారీ వంటి అంశాలు విద్యార్థుల భవిష్యత్తును ప్రభావితం చేయకుండా అన్ని చర్యలు తీసుకుంటున్నామని అధికారులు హామీ ఇచ్చారు. వారి భవిష్యత్తు పట్ల విశ్వవిద్యాలయం అత్యంత బాధ్యతతో వ్యవహరిస్తుంది. ప్రతి సమస్యకు సమర్థ పరిష్కారం అందించేందుకు విశ్వవిద్యాలయం కట్టుబడి ఉంది," అని వారు తెలిపారు.

ప్రతిష్ఠతో నడుస్తున్న విశ్వవిద్యాలయం:

విక్రమ సింహపురి విశ్వవిద్యాలయం ఎన్నో సంవత్సరాలుగా విద్యా రంగంలో విశిష్ట ప్రతిష్ఠను సంపాదించుకుంది. ఇటీవల వచ్చిన ఆరోపణలు విద్యా సంస్థ ప్రతిష్ఠను దెబ్బతీయడమే లక్ష్యంగా లేవనెత్తబడినవిగా అనిపిస్తున్నాయని అధికారులు తెలిపారు. "ప్రతి విద్యా సంస్థలో కొన్ని చిన్న సమస్యలు సహజం. కానీ అవి ప్రాధాన్యం లేని అంశాలు, విద్యార్థులపై ఎటువంటి ప్రభావం చూపవు. ఆరోపణల వెనుక ఉన్న అసత్య ప్రచారాన్ని అంగీకరించలేము," అని విశ్వవిద్యాలయం యాజమాన్యం పేర్కొంది.

సాంకేతిక సమస్యల పరిష్కారంపై దృష్టి:

పరీక్షల విభాగం ఆధునిక సాంకేతికతను వినియోగిస్తూ విద్యార్థులకు మెరుగైన సేవలు అందించేందుకు ప్రయత్నిస్తున్నదని అధికారులు

జిల్లాలో ప్రవేటు బస్సులు నడిపేందుకు
అనుమతులు:కలెక్టర్

విశాలాంధ్ర బ్యూరో-నెల్లూరు :నెల్లూరు నగరంతో పాటు జిల్లాలోని ఇతర పట్టణాల్లో ప్రవేటు బస్‌లు నడిపేందుకు ఆసక్తి కలిగిన వారు ముందుకు వస్తే వెంటనే అనుమతులిస్తామని జిల్లా కలెక్టర్ ఒ. ఆనంద్ తెలిపారు.శుక్రవారం కలెక్టరేట్లోని తిక్కన ప్రాంగణంలో ప్రాంతీయ రవాణా ఆధారిటీ సమావేశం నిర్వహించారు. నెల్లూరునగరంలోఇప్పటికే పర్మిట్ ఉన్నటువంటి రూట్లు, నూతన రూట్లలో సిటీ బస్లు తిప్పుకునేందుకు ప్రవేటు ఆపరేటర్లకు అనుమతి కొరకు చేసుకున్న దరఖాస్తులను పరిశీలించారు. ప్రభుత్వ ప్రజా రవాణా శాఖ లేవనెత్తిన అనుమానాలను నివృత్తి చేసి అనుమతి మంజూరు చేయాలని సూచించారు. నెల్లూరు నగరం తో పాటు రూరల్ పరిధిలో ప్రతిపాదించిన ఇప్పటికే అనుమతి ఉన్న7 రూట్లలో,నూతనంగా అనుమతి కోరిన ఏడు రూట్లలో ప్రవేటు బస్సు సర్వీసులు నడిపేందుకు దరఖాస్తులను జిల్లా కమిటీ ఆమోదిస్తూ ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపాలని సూచించారు.ఆర్టిసి కూడా ప్రవేట్ తో పోటీ పడి టౌన్ సర్వీసులు నడపాలని సూచించారు. ప్రభుత్వ, ప్రయివేటు విభాగాలు అంతిమంగా ప్రజలకు సేవ చేసేందుకు పోటీ పడాలని కోరారు.ఈ సమావేశంలో ఉప రవాణా కమిషనర్ చందర్,ఆర్టిఒ సిరి చందన, జిల్లా ప్రజా రవాణా అధికారి మురళీ బాబు, పలువురు రవాణా, ప్రజా రవాణా శాఖల అధికారులు, దరఖాస్తు చేసుకున్న ప్రవేట్ ఆపరేటర్లు పాల్గొన్నారు.

శ్రీ భగవాన్ వెంకయ్య స్వామికి ప్రత్యేక అభిషేకాలు

విశాలాంధ్ర-మనుబోలు: మనుబోలు చెర్లోపల్లి రైల్వే గేట్ సమీపాన వెలసి ఉన్న శ్రీ భగవాన్ వెంకయ్య స్వామి వారి యొక్క దేవస్థానం వద్ద శుక్రవారం వైకుంఠ ఏకాదశి సందర్భంగా భగవాన్ వెంకయ్య స్వామి వారికి పంచామృత అభిషేకం దునిపూజ విష్ణు సహస్రనామ పారాయణ కార్యక్రమం భారీ అన్నదాన కార్యక్రమం నిర్వహించడం జరిగింది వందలాది భక్తులు శ్రీ భగవాన్ వెంకయ్య స్వామి వారిని దర్శించుకుని తీర్థప్రసాదాలు స్వీకరించారు. ఈ కార్యక్రమానికి ఉభయ దాతలుగా నెల్లూరు చిన్న బజారుకు చెందిన మక్కం రత్నం శెట్టి వారి కుటుంబ సభ్యులు ఉభయ దాతలు వ్యవహరించారు అర్చకులు శ్రీనివాసులు ప్రత్యేక పూజలు నిర్వహించారు.

ఘనంగా ముక్కోటి ఏకాదశి

విశాలాంధ్ర- ముత్తుకూరు : మండలంలోని వైష్ణవాలయాలలో ముక్కోటి ఏకాదశి పర్వదిన సందర్భంగా వైష్ణవాలయాలలో ఉత్తర ద్వార దర్శనాన్ని పలువురు భక్తులు స్వామివారి దర్శించుకున్నారు. ముత్తుకూరు లోని చెన్న కేశ్వర స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి బ్రహ్మోత్సవం నిర్వహించారు. కృష్ణపట్నంలోని శ్రీ రుక్మిణి సత్యభామ సమేత వేణుగోపాల స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించడం కాకుండా గ్రామోత్సవం కూడా నిర్వహించడం జరిగింది. అలాగే పొట్టిపాడు రామాలయంలో కూడా ప్రత్యేక పూజలు నిర్వహించడం జరిగింది. అలాగే ఈపూరులోని చెన్నకేశవస్వామి ఆలయంలో వంశపారంపర్య ట్రస్ట్ ఇసనాక బాల కృష్ణారెడ్డి ప్రత్యేక పూజలు నిర్వహించి అలాగే గ్రామంలో గ్రామోత్సవం కూడా నిర్వహించారు. మామిడిపూడిలోని కోదండ స్వామి ఆలయంలో కూడా ప్రత్యేక పూజలు నిర్వహించి భక్తులు వైకుంఠ ద్వార దర్శనం చేసుకున్నారు. అలాగే మండలంలో జరిగిన వివిధ ఆలయాల ప్రత్యేక పూజలు కార్యక్రమంలో నాయకులు అధికారులు పాల్గొన్నారు.

దేవుని చల్లని చూపు ప్రజలపై ఉండాలి

విశాలాంధ్ర -కావలి : దేవుని చల్లని చూపు కావలి నియోజకవర్గ ప్రజలపై ఉండాలని కావలి శాసన సభ్యులు దగుమాటి వెంకట క్రిష్ణారెడ్డి అన్నారు. శుక్రవారం ముక్కోటి ఏకాదశి సందర్భంగా ఆయన కుమార్తె సంహిత రెడ్డి, అల్లుడు బినీత్ రెడ్డి తో కలిసి కావలి పట్టణం బృందావనం కాలనీలోని వెంకటేశ్వర స్వామిని, విష్ణాలయం వీధిలోని లోని విష్ణు మూర్తిని, బోగోలు మండలం కొండబిట్రగుంట లోని శ్రీ ప్రసన్న వెంకటేశ్వర స్వామిని ఆయన దర్శించుకున్నారు. ఆలయాలకు విచ్చేసిన ఎమ్మెల్యే కు ఆలయ కమిటీ సభ్యులు ఘనంగా స్వాగతం పలికారు. ప్రత్యేక పూజల్లో పాల్గొన్న ఎమ్మెల్యే తీర్థ, ప్రసాదాలను స్వీకరించారు. అనంతరం ఎమ్మెల్యే మీడియాతో మాట్లాడుతూ ముక్కోటి ఏకాదశి విశిష్టత ను తెలియజేసారు. కావలి నియోజకవర్గ ప్రజలు సుభిక్షంగా ఉండాలని ఆయన కోరుకున్నారు.

వ్యాధులు ప్రభలకుండా ముందస్తు చర్యలు

విశాలాంధ్ర -మర్రిపాడు: మండలం లోని రామానాయుడు పల్లి గ్రామాన్ని జిల్లా మలేరియా అధికారి హుస్సేనమ్మ, మర్రిపాడు వైద్య అధికారి గోపీనాథ్ శుక్రవారం సందర్శించారు. ఈ సందర్భంగా గ్రామంలోని పలు ప్రాంతాలను పరిశీలించి వ్యాధులు ప్రబలకుండా ముందస్తు చర్యల్లో భాగంగా మురికి కుంటలు డ్రైనేజీ కాలువలలో ఎబేట్ స్ప్రే, ఆయిల్ బాల్స్, వేసి వ్యాధుల బారిన పడకుండా గ్రామస్తులకు పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలోగ్రామ సర్పంచ్ వెంకటేశ్వర్లు, ఎంపీహెచ్ఓ కొండారెడ్డి, ఎం పి హెచ్ ఎస్ జగన్, ఎమ్మెల్ హెచ్ పి సింధు, ఏఎన్ఎం శైలజ, ఆరోగ్య కార్యకర్త పెంచలయ్య, ఆశ శుభ రత్నమ్మ,ధనమ్మ పాల్గొన్నారు.

పేద ప్రజలకు ఇల్లు పింఛన్లు వెంటనే ఇవ్వాలి: సిపిఐ

విశాలాంధ్ర బ్యూరో- నెల్లూరు: భారత కమ్యూనిస్టు పార్టీ ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘంఆధ్వర్యంలో శుక్రవారం కోవూరు నియోజకవర్గం పెద్ద ఎత్తున నిరసన కార్యక్రమం చేపట్టడం జరిగింది తొలుత ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్ నుండి ఎమ్మార్వో కార్యాలయం వరకు వారి ప్రదర్శన నిర్వహించారు అనంతరం తాసిల్దార్ కు వినతి పత్రంతో ఇంటి నివేశన స్థలాల అర్జీలు కూడా అందజేయడం జరిగింది ఈ సందర్భంగా జరిగిన సభలో సిపిఐ మాజీ జిల్లా కార్యదర్శి వి రామరాజు వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి నందిపోగు రమణయ్య లు మాట్లాడుతూ పేద ప్రజల కోసం ఇల్లు స్థలాలు, పింఛన్లు, రేషన్ కార్డు, కరెంటు బిల్లులు, ఉచిత బస్ అమలు జరపాలి అని డిమాండ్ చేశారు. గత ప్రభుత్వం చేసిన వైఫల్యాలను ఎండగడుతూ ఈ కూటమి ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీలు నెరవేర్చటంలో పూర్తిగా విఫలమైందని అధికారం చేపట్టి ఆరు నెలలు దాటిన ఇచ్చిన హామీలను అమలు చేయడంలో పూర్తిగా విఫలమైందని ఇప్పటికైనా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఇచ్చిన హామీలను అమలు చేయాలని లేని పక్షంలో పెద్ద ఎత్తున ఆందోళన చేపట్టవలసి వస్తుందని గత ప్రభుత్వానికి ప్రజలు పట్టించిన గతే మీకు పట్టించేందుకు ప్రజలు సిద్ధంగా ఉన్నారని కనుక ఇప్పటికైనా కూటమి ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయడంలో పెద్ద చూపాలని వారు డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలోవ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు దండూరి కామేశ్వరరావు, వ్యవసాయ కార్మిక సంఘంసహాయ కార్యదర్శి బొమ్మి విజయ్ కుమార్, ప్రజానాట్య మండలి సంఘం జిల్లా కార్యదర్శి గుది విజయ్ కుమార్, సిపిఐ శాఖ కార్యదర్శి లక్ష్మయ్య , శాఖ సహాయ కర్యదర్శి చెంచయ్య ,డప్పు కళాకారులు కిరణ్ కుమార్, హను మంత్రావు,తదితరులుపాల్గొన్నారు.

రంగనాథస్వామి ఆలయ

పూర్వవైభవానికి కృషి: మంత్రి ఆనం

విశాలాంధ్ర బ్యూరో-నెల్లూరు : నెల్లూరులో ఎంతో ప్రాశస్త్యం గల చారిత్రాత్మక ఆలయమైన శ్రీ తల్పగిరి రంగనాథ స్వామి ఆలయ పూర్వవైభవానికి కృషి చేస్తామని రాష్ట్ర దేవాదాయ,ధర్మాదాయశాఖ మంత్రి ఆనం రామనారాయణరెడ్డి చెప్పారు. శుక్రవారం ముక్కోటి ఏకాదశి పర్వదినాన్ని పురస్కరించి రంగనాథస్వామిని ఉత్తరద్వార దర్శనం చేసుకుని ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు. స్వామి, అమ్మవారిని దర్శించుకున్నారు. మంత్రికి వేదపండితులు ప్రత్యేకంగా ఆహ్వానించి ఘనస్వాగతం పలికి వేద ఆశీర్వచనం చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ రంగనాథస్వామి ఆలయంలో గతంలో రకరకాల రంగులు వేశారని, వీటిని తొలగించి గతంలో ఉన్న పురాతన రాతి కట్టడంగానే ఉండేలా చర్యలు చేపడ్తామని చెప్పారు. మంత్రి నారాయణ, ఎంపీలు వేమిరెడ్డి ప్రభాకరరెడ్డి, మాగుంట శ్రీనివాసులు రెడ్డితో చర్చించి ఆలయంలో అభివృద్ధి పనులు చేపట్టనున్నట్లు చెప్పారు. ఆలయ గర్భగుడిలో కూడా కొన్ని పనులు చేయించాలని గమనించినట్లు చెప్పారు. వేద పండితుల సలహాలు, ఆగమశాస్త్రం మేరకు శ్రీ రంగనాథస్వామి ఆలయ పూర్వవైభవానికి కృషి చేస్తామని మంత్రి స్పష్టం చేశారు. ముక్కోటి ఏకాదశి పర్వదినాన్ని తమ తల్లి పేరుతో తమ కుటుంబసభ్యులు ఉభయకర్తలుగా ఈ ఉత్సవాల్లో పాల్గొనడం, స్వామిని ఉత్తరద్వారంలో దర్శించుకోవడం మహదానందం, అదృష్టంగా మంత్రి చెప్పారు. మంత్రి వెంట దేవాదాయశాఖ అసిస్టెంట్ కమిషన్ జనార్దన్‌రెడ్డి, ఈవో శ్రీనివాసులురెడ్డి తదితరులు ఉన్నారు. అలాగే రంగనాథస్వామిని దర్శించుకున్న ఒంగోలు ఎంపీ మాగుంట శ్రీనివాసులు రెడ్డి , ఎస్పీ కృష్ణ కాంత్, దంపతులుతల్పగిరి రంగనాథ స్వామిని ఉత్తర ద్వార దర్శనం చేసుకుని ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు. మంత్రి ఆనం సమక్షంలో వేద పండితులు వేద ఆశీర్వచనాలతో వీరిని ఆశీర్వదించారు.

కుట్టు మిషన్లు పంపిణీ

విశాలాంధ్ర -కావలి : స్వయం ఉపాధి లో మహిళా లోకానికి అండగా నిలవడం లో ప్రతి సేవా సంస్థ చొరవ చూపాల్సిన అవసరం ఎంతైనా ఉందని రామ్ సెంటర్ డైరెక్టర్ కూనం తాతిరెడ్డి పేర్కొన్నారు. మైనేని రవికుమార్ గారి సహకారం తో శ్రీసాయి చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో కుట్టు మిషన్లు పంపిణీ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన బ్యాంకు ఆఫ్ ఇండియా సీనియర్ బ్రాంచ్ మేనేజర్ నాగరాజ్ సింగ్ గారు మహిళా భ్యుదయానికి సేవా సంస్థలు ఇచ్చే సహకారం తో సమాజాభివృద్ధికి దోహదపడుతుందని అన్నారు.శ్రీ సాయి ఛారిటబుల్ ట్రస్ట్ మాధవి ఉచితంగా శిక్షణ ఇవ్వడమే కాక ఉచితంగా మిషన్లు ఇవ్వడం కూడా అభినందనీయమని కొనియాడారు. రామ్ సెంటర్ డైరెక్టర్ కూనం తాతిరెడ్డి మాట్లాడుతూ ఇలాంటి సేవలు బహు అరుదుగా ఉంటాయని, కావలి పట్టణంలో పొన్నగంటి మాధవి కే ఇలాంటి ఘనత దక్కుతుందని అన్నారు.

అభియోగాలు అసత్యం: ఉపకులపతి

(మొదటి పేజీ తరువాయి) సమస్యలు వచ్చినపుడు తగిన సవరణలు చేయడం సహజం. విద్యార్థుల జీవితాలను రక్షించడం, వారికి న్యాయం చేయడం మా మొదటి కర్తవ్యం," అని ఉపకులపతి అన్నారు.

నమ్మకంతో ముందుకు సాగుదాం:

విద్యార్థులు మరియు తల్లిదండ్రులు విశ్వాసంతో ఉండాలని, ఆరోపణల వెనుక ఉన్న నిజాలను తెలుసుకోకుండా మోసపోవద్దని విశ్వవిద్యాలయం విజ్ఞప్తి చేసింది. "విశ్వవిద్యాలయం ప్రతిష్ఠను కాపాడుతూ, విద్యార్థుల అభ్యున్నతికి ప్రతి క్షణం కృషి చేస్తుంది" అని వారు హామీ ఇచ్చారు.

విద్యార్థుల హితమే మా లక్ష్యం:

విద్యార్థుల ప్రయోజనాలే తమ ప్రథమ ప్రాధాన్యమని, వారికి ఉత్తమ విద్య అవకాశాలు కల్పించేందుకు విశ్వవిద్యాలయం ఎల్లప్పుడూ సిద్ధంగా ఉందని అధికారులు తెల్పి చెప్పారు. "సమస్యల పరిష్కారంలో తగిన పారదర్శకత, సమయస్ఫూర్తితో పని చేస్తూ, ప్రతి విద్యార్థికి మేలు చేయడమే మా లక్ష్యం," అని విశ్వవిద్యాలయం ప్రకటించింది. 2024 సంవత్సరములో విశ్వవిద్యాలయం సకాలములో విద్యార్థులకు పరీక్షలు నిర్వహించి, ఉత్తీర్ణత సాధించిన విద్యార్థులందరికీ సుమారుగా 7500 డిగ్రీ మరియు 5600 పి.జి. విద్యార్థులకు 'ప్రోవిషనల్ సర్టిఫికెట్స్ మార్క్స్ మెమోస్' అందజేయడం జరిగింది.

సంపూర్ణ న్యాయం, భవిష్యత్తు పై నమ్మకం:

విక్రమ సింహపురి విశ్వవిద్యాలయం న్యాయబద్ధతతో విద్యార్థుల సమస్యలను పరిష్కరించేందుకు కట్టుబడి ఉంది. ఈ విశ్వవిద్యాలయం ప్రతిష్ఠను ఎటువంటి భంగం కలగకుండా ప్రతిఒక్కరు సహకరించాలని విశ్వవిద్యాలయ యాజమాన్యం విజ్ఞప్తి చేస్తుంది.

ముదిరాజ్ పాలెంలో ఘనంగా వైకుంఠ ఏకాదశి వేడుక

విశాలాంధ్ర- కందుకూరు రూరల్ : వైకుంఠ ఏకాదశి సందర్భంగా ఉమ్మడి ప్రకాశం జిల్లా కందుకూరు పట్టణం మదిరాజ్ పాలెంలో ఏకాదశి పండుగను ఘనంగా నిర్వహించారు. తెల్లవారుజాము నుండే మంగళ వాయిద్యాల మధ్య వేద పండితులు రామాలయం లోని కోదండ రామయ్యకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. పవిత్రమైన ఈరోజున భక్తులు ఉత్తర ద్వారం నుంచి స్వామివారిని దర్శించుకున్నారు. అనంతరం కలియుగ దైవం విష్ణుమూర్తిని ప్రత్యేకంగా అలంకరించి గరుడ వాహనంపై పుర వీధులలో గ్రామోత్సవం నిర్వహించారు. కార్యక్రమంలో కార్యక్రమంలో మత్స్యకారుల సంఘం అధ్యక్షులు కొంగల నాగరాజు, రుద్రబోయిన రాజు, మోసంగి కోటేశ్వరరావు, కొండిబోయిన శ్రీనివాసులు, బయ్యా నాంచారయ్య, గుబ్బరబోయిన రామరాజు, బాలిబోయిన తిరుమలరావు, ప్రభాకర్, మోసంగి హరి, రుద్రబోయిన రాజు, పోతురాజు వెంకటేశ్వర్లు, మోసంగి ప్రసాద్, కృష్ణంరాజు, రుద్రబోయిన రాజు, బైరీడీ చిన్నారావ్, నరేష్, వేణు, బాల, హరిబాబు, గోవిందు, సాయిరాజ్, కార్తీక్, చంద్ర, ఒగూరు రమేష్, శ్రీను, నరసింహం, చెన్నయ్య, మాల్యాద్రి, వెంకటేష్, వెంకటేశ్వర్లు, గుణ, శివ, మధుబాబు, సాయిరాజ్, ప్రసాద్, అనీల్, సుధీర్ తోపాటు స్థానిక యువకులు మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

అదానీ వరల్డ్ స్కూల్‌లో సంక్రాంతి వేడుకలు

విశాలాంధ్ర బ్యూరో నెల్లూరు :కృష్ణపట్నం పోర్టులోని అదానీ వరల్డ్ స్కూల్‌లో సంక్రాంతి వేడుకలు ఆనందం, సంప్రదాయం సాంస్కృతిక వైభవంతో శుక్రవారం ఘనంగా నిర్వహించారు విద్యార్థులు సాంప్రదాయ దుస్తులను అలంకరించి, పండుగ యొక్క గొప్ప వారసత్వాన్ని ప్రదర్శించారు మరియు ప్రేక్షకులను వారి ఉత్సాహం సృజనాత్మకతతో మంత్ర ముగ్ధులను చేశారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా అదానీ కృష్ణపట్నం పోర్ట్ లిమిటెడ్ సీఈఓ జగదీష్ పటేల్ ప్రత్యేక అతిథిగా జి. వేణుగోపాల్ హాజరయ్యారు. సిఎస్ ఆర్ హెడ్ రాజేష్ రంజన్ కార్పొరేట్ వ్యవహారాల అధిపతి కె. మృత్యుంజయ రామ్, భద్రతా మేజర్ వెంకటేష్ భాస్కర్ విశిష్ట అతిథులు కూడా ఈ కార్యక్రమానికి హాజరై విద్యార్థులకు హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు.పాఠశాల ప్రిన్సిపాల్ శోభా మిత్రా, మాట్లాడుతూమన సాంస్కృతిక వారసత్వాన్ని కాపాడుకోవడంలో ప్రోత్సహించడంలో సంక్రాంతి వంటి పండుగల ప్రాముఖ్యతను నొక్కి చెప్పారు. ఈ వేడుకలు మన సంప్రదాయాలు, ఆధ్యాత్మికత, కుటుంబ బంధాలను ప్రతిబింబిస్తాయని ఆమె అన్నారు భోగి, సంక్రాంతి,కనుమ గురించి మాట్లాడుతూ, ఆమె వాటి ప్రాముఖ్యతను వివరించారు. వివిధ పోటీలలో విజేతలుగా నిలిచిన వారికి వారి కృషి ప్రతిభను గుర్తిస్తూ బహుమతులు పంపిణీ చేశారు. వైస్ ప్రిన్సిపాల్ వరలక్ష్మి విద్యార్థులు ఉపాధ్యాయులు ఉత్సాహంగా పాల్గొనడం పట్ల తన ఆనందాన్ని వ్యక్తం చేశారు, ఈ కార్యకలాపాలు సంప్రదాయం, సృజనాత్మకత జట్టుకృషి పట్ల గౌరవ భావాన్ని ఎలా పెంచుతాయో నొక్కి చెప్పారు. పాఠశాల కోఆర్డినేటర్లు - సుమన్, దేవకి, అనీస్ ఉష - సమిష్టి కృషి వల్ల ఈ కార్యక్రమం విజయం సాధ్యమైంది. పరిపాలనా బృందం అద్భుతమైన అలంకరణలను ఏర్పాటు చేసి, పండుగ వాతావరణాన్ని సృష్టించింది. ఉపాధ్యాయులు సిబ్బంది పాల్గొన్నారు.

భక్తులతో కిటకిటలాడిన దేవాలయాలు

విశాలాంధ్ర- మనుబోలు: స్థానిక విష్ణు దేవాలయం చెన్నకేశవ దేవాలయం లో వైకుంఠ ఏకాదశి పర్వదినం పురస్కరించుకొని ప్రత్యేక పూజలు మరియు గ్రామోత్సవాన్ని వైభవంగా నిర్వహించారు. శుక్రవారం వేకోసాముల శ్రీ మహావిష్ణువు ప్రత్యేకంగా అలంకరించి గరుడ వాహనము పై కొలువు తీర్చి దర్శనాన్ని అర్చకులు హనుమాచార్యులు,సుబ్రహ్మణ్యం శర్మ ఏర్పాటు చేసి ప్రత్యేక పూజలను నిర్వహించారు. శ్రీదేవి భూదేవి సమేత చెన్నకేశవ స్వాముల వారిని ప్రత్యేకముతో పూలతో ప్రత్యేకంగా అలంకరించారు. భక్తులు అధిక సంఖ్యలో స్వామివారిని దర్శించుకుని పూజలు నిర్వహించి టెంకాయలు కొట్టి తమ మొక్కులను తీర్చుకున్నారు. అనంతరం గరుడోత్సవాన్ని గ్రామ పురవీధుల్లో గ్రామోత్సవం నిర్వహించగా మహిళలు తమ ఇళ్ల వద్ద టెంకాయలు కొట్టి తమ ముక్కులను తీర్చుకున్నారు. ఈ కార్యక్రమానికి పెనుగొండ సుధాకర్ శాంతి దంపతులు ఉభయ దాతలుగా వ్యవహరించారు. వీరి తో పాటు బొమ్మిరెడ్డి పార్థ రెడ్డి దండు చంద్రశేఖర్ రెడ్డి ,చిట్టమూరు మధుసూదన్ రెడ్డి, శివ, మాల్లబత్తిన వెంకు రెడ్డి తదితరులు దేవాలయం మరమతల కోసం తమ ఆర్థిక సహాయాన్ని అందజేశారు.చెన్నకేశవ స్వామి ఆలయ ఉబయదాతలుగా ఆలయ కమిటీ వ్యవహరించారు.

పైలాన్‌వద్ద ఆహారకరమైన వాతావరణం కల్పించాలి: ఎంపీడీవో

విశాలాంధ్ర- గుడ్లూరు: రామాయపట్నం పోర్టు ఎంట్రన్స్‌లో ఉన్న పైలాన్ దగ్గర ఆహ్లాదకరమైన వాతావరణంలో పార్క్ ఉండవలసి ఉండగా జంగిల్‌తో నిండి ఉన్నందున, జంగిల్‌ను క్లియర్ చేసి ఆహ్లాదకరమైన వాతావరణాన్ని కలిగించే ఉద్దేశంతో అక్కడ పార్కును డెవలప్ చేసే విధంగా సంబంధిత గ్రామ పంచాయతీ సర్పంచ్ చేపల రమణయ్య, రామాయపట్నం పోర్టు ఇంజనీరింగ్ అధికారులతో కలిసి పార్కును అభివృద్ధి చేయాల్సిందిగా అదేవిధంగా పోర్టు ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లి నిరంతర పర్యవేక్షణలో ఉండేలా చర్యలు చేపట్టాల్సిందిగా ఎంపీడీవో వెంకటేశ్వరరావు మాట్లాడడం జరిగింది. అదే విధంగా ఆవులవారిపాలెం, మొండివారిపాలెం గ్రామాలలో ఉపాధి హామీ పథకం ద్వారా వేతనదారులు లబ్ధి పొందే విధంగా వేజ్ సీకర్స్‌కు అవగాహన కల్పించడంతోపాటు స్థానికంగా ఉన్న గ్రామకాపు ఆవుల శీనుతో మాట్లాడి జాబ్ కార్డులో లేని వారందరినీ జాబ్ కార్డుకు దరఖాస్తు చేసుకునే విధంగా ప్రోత్సహించాలని ఉపాధి పనులకు జాబ్ కార్డు కలిగిన ప్రతి ఒక్కరు ఉపాధి పనులకు వచ్చే విధంగా అవగాహన కల్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో స్థానికులతో పాటు ఫీల్డ్ అసిస్టెంట్, మేట్ పంచాయతీ కార్యదర్శి మరియు ఉపాధి హామీ ఎపిఒ షేక్ అబ్దుల్లా పాల్గొనడం జరిగింది.

పలు విష్ణు ఆలయాలను సందర్శించిన: అలహరి సుధాకర్

విశాలాంధ్ర -కావలి : ముక్కోటి ఏకాదశి సందర్భంగా కావలి నియోజకవర్గంలో జనసేన పార్టీ ఇంచార్జి శ్రీ అలహరి సుధాకర్ వివిధ విష్ణు ఆలయాలు అయినటువంటి కొండ బిట్రగుంట శ్రీ ప్రసన్న వెంకటేశ్వర స్వామివారి ఆలయంలో, కావలి బృందావనం కాలనీలోని శ్రీ వేంకటేశ్వర స్వామి వారి ఆలయంలో మరియు కావలి టౌన్‌లోని విష్ణు ఆలయములో స్వామివారిని ఉత్తరద్వార దర్శనం చేసుకున్నారు. ఈ సందర్భంగా అలహరి సుధాకర్ మాట్లాడుతు ఈ రోజు ముక్కోటి దేవతలు కొలువు తీరిన ముక్కోటి ఏకాదశి సందర్భంగా ప్రతీ ఒక్కరూ కావలి నియోజకవర్గం లోని మరియు భారతదేశ ప్రజలు ప్రతీ ఒక్కరు సుఖసంతోషాలతో ఉండాలని ఆ భగవతున్ని కోరుకున్నాను అన్నారు. వీరితో పాటూ కావలి జనసేన పార్టీ నాయకులు సాధు శ్రీధర్ దంపతులు, పొబ్బ సాయి, మస్తాన్, మండా శ్రీను, సుబ్బు,కళ్యాణ్ తదితరులు పాల్గొన్నారు.

తల్లి బిడ్డ ఆరోగ్యంగా వుండాలి

విశాలాంధ్ర -కావలి: ప్రధాన మంత్రి సురక్షిత మాతృత్వ పథకము క్రింద డాక్టర్ రామ్ సెంటర్ విశ్వోదయ సహకారంతో కావలి రాజీవ్ నగర్ పి. హెచ్. సి ఆధ్వర్యంలో గైనకాలజిస్ట్ డాక్టర్ లక్ష్మీ గర్భవతులకు, బాలింతలకు వైద్య పరీక్షలు నిర్వహించారు. గైనకాలజిస్ట్ డాక్టర్ లక్ష్మీ మాట్లాడుతూ గర్భవతులు క్రమం తప్పకుండా వైద్య పరీక్షలు చేయించు కోవాలని, మాతృమరణాలు,శిశుమరణాలు లేకుండా చూడడం ఈ పథకం ఉద్దేశం అని, గర్భవతులకు అనేక వైద్య సలహాలు ఇచ్చారు. తల్లి బిడ్డ ఆరోగ్యంగా వుండాలి అన్నారు.సీజనల్ వ్యాధులపై అవగాహన కలిగించారు. డాక్టర్ రామ్ సెంటర్ డైరెక్టర్ కూనం తాతిరెడ్డి మాట్లా దుతూ గర్భవతులు మూఢనమ్మకాలు పెట్టుకోకుండా వైద్యుల సలహాలు పాటించాలని పౌష్టికాహారం తీసుకోవాలని రక్తహీనత లేకుండా చూచుకోవాలని ఆరోగ్యవంతమైన బిడ్డకు జన్మ నివ్వాలని కోరారు. సామాజిక కార్యకర్త మాల కొండారెడ్డి మాట్లాడుతూ లింగ వివక్షత, బాల్య వివాహాల వలన నష్టాలపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో కమ్యూనిటి ఆర్గనైజర్ సునీత, ఎయన్‌యంలు, ఆశా వర్కర్లు , గర్భవతులు , బాలింతలు పాల్గొన్నారు.తదుపరి డాక్టర్ రామ్ సెంటర్, విశ్వోదయ వారు ఐరన్ పోలిక్ సిరపులు పంపిణీ చేశారు.

సంస్కృతి, సాంప్రదాయాలకు ప్రతీక సంక్రాంతి

విశాలాంధ్ర- వలేటివారిపాలెం: సంస్కృతి, సాంప్రదాయాలకు ప్రతీక సంక్రాతి పండుగ అని, పండుగను సంస్కృతి సాంప్రదాయాలు మర్చిపోతున్న తరుణంలో చుండి అంగన్వాడీ సెంటర్ కార్యకర్తలు, ఆయాలు కనువిందు చేసే విధంగా సంస్కృతిని కాపాడుతూ భవిష్యత్తు చిన్నారులకు పండుగ విశిష్టను తెలియజేయడం సంతోషదాయకమని అంగన్వాడీ సూపర్వైజర్ సునీత పేర్కొన్నారు.శుక్రవారం కందుకూరు ప్రాజెక్ట్ వలేటివారిపాలెం మండలం చుండి అంగన్వాడీ సెంటర్‌లో సీడీపీఓ శరిష్ఠ సూచనల మేరకు సూపర్వైజర్ సునీత ఆధ్వర్యంలో ముందస్తు సంక్రాంతి సంబరాలు ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా సూపర్వైజర్ సునీత పిల్లలకు భోగి పండ్లు పోసారు. బొమ్మల కొలువు, భోగి మంట, పిల్లలతో హరిదాసు, కోలాట ప్రదర్శన, గాలిపటాల ప్రదర్శన ఆకట్టుకున్నాయి అనంతరం సూపర్వైజర్ సునీత మాట్లాడుతూ ఇలాంటి పండుగ వాతావరణం సృష్టించడం చాలా సంతోషంగా ఉందని అంగన్వాడీ కార్యకర్తలను సహాయకులను అభినందించారు. చిన్నారులతో ఇంతటి కార్యక్రమం నిర్వహించినందుకు అంగన్వాడీ కార్యకర్తలు, హెల్పర్లను అందుకు సహకరించిన ప్రతి ఒక్కరికీ ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు చిన్నారులకు మన సంప్రదాయాలు అర్థమయ్యేలా కళ్ళకు కట్టినట్లు వారికి చూపిస్తూ వారిచే వేష భాషల ద్వారా చేయించడంతో చిన్నారులకు మన సాంప్రదాయాలు తెలుస్తాయని అన్నారు ఈ కార్యక్రమం లో వర్కర్స్ జ్యోతి, రాజ్యలక్ష్మి, సుబ్బమ్మ, అమరజ్యోతి, హెల్పర్స్ రమ, సుశీల మరియు తల్లులు తదితరులు పాల్గొన్నారు.

మినీ గోకులం ప్రారంభించిన టిడిపి నేతలు

విశాలాంధ్ర-మనుబోలు: రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ఆదేశాల మేరకు మనుబోలు మండలం వెంకన్నపాలెం గ్రామం మినీ గోకులాన్ని టిడిపి నాయకులు పి రామకృష్ణయ్య ప్రారంభించారు. గ్రామానికి చెందిన వీరయ్య షెడ్డు రెండు లక్షల 30 వేల ఎన్ఆర్ఈజీఎస్ నిధులతో ప్రారంభించడం జరిగింది. పాడి రైతు శ్రేయస్సు కొరకు ప్రభుత్వం చేపట్టిన మినీ గోకులం ప్రారంభోత్సవ కార్యక్రమం విజయవంతంగా జరిగింది. పాడి రైతులు రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన ఈ కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల టీడీపి కన్వీనర్ గాలి రామకృష్ణారెడ్డి, హనుమంత నాయుడు, సూరిశెట్టి నాగేశ్వరరావు, శేఖర్ నాయుడు, వినోటి భాస్కర్ రెడ్డి, మహేంద్ర, గురవారెడ్డి, రాజమ్మ, సుప్రజ, ఎన్ఆర్ఈజీఎస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

సంక్షేమ హాస్టల్స్ సంక్షోభంలో ఉన్నాయి కాపాడండి

దళిత సంఘర్షణ సమితి జిల్లా అధ్యక్షులు ఎస్.మల్లి

విశాలాంధ్ర -కావలి: సంక్షేమ హాస్టల్స్ సంక్షోభంలో ఉన్నాయి కాపాడాలని దళిత సంఘర్షణ సమితి జిల్లా అధ్యక్షులు ఎస్.మల్లి పేర్కొన్నారు. గురువారం ఆర్డిఓ కార్యాలయం ధర్నా నిర్వహించి ఆర్డిఓకి వినతి పత్రం అందించారు. ఈసందర్భంగా దళిత సంఘర్షణ సమితి జిల్లా అధ్యక్షులు ఎస్.మల్లి మాట్లాడుతూ సంక్షేమ హాస్పటల్స్‌పై హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి స్పందించిన తీరు మంచి విధానమని తెలిపారు. 90వేలమంది దళిత, గిరిజన బిడ్డలు హాస్టల్స్‌లో దుర్భర జీవితం గడుపుతున్నారని తెలిపారు. దోమలను నివారించడానికి దోమతెర లేదని తలుపులు, కిటికీలు లేక సరైన పౌష్ఠిక ఆహారం లేక విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. అంటువ్యాధులు వ్యాపిస్తున్నాయని ప్రభుత్వాలు ఒకరిమీద ఒకరు చెప్పుకోవడం బాధకరమని అన్నారు. ఇప్పటికి హాస్టల్స్‌లో నోట్‌పుస్తకాలు, గ్లాసులు, దుప్పట్లు విద్యార్థులకు ఇవ్వలేదని తెలిపారు. తక్షణమే అన్ని సౌకర్యాలు హాస్టల్స్‌లో కల్పించాలని కోరారు. వీటిపై చర్యతీసుకోకుంటే సోమవారం కలెక్టరేట్ వద్ద ధర్నా చేస్తామని తెలిపారు ఈకార్యక్రమంలో జరుగు మల్లి విజయరత్నం, వెంకటశేషయ్య, అంచిపాక రత్నం పాల్గొన్నారు.

ప్రజల చేతుల్లో అక్షర ఆయుధం విశాలాంధ్ర

విశాలాంధ్ర - ఉలవపాడు : విశాలాంధ్ర నూతన సంవత్సర క్యాలెండర్ ను ఉలవపాడు మండల అధికారులు శుక్రవారంనాడు ప్రారం భించారు. ఈ సందర్భంగా ఉలవ పాడు మండలం ఎస్సై అంకమ్మ మాట్లాడుతూ అనుక్షణం ప్రజల సమస్యలపై అలుపెరుగని పోరాటం చేస్తూ వజ్రాల వంటి అక్షర ఆయు ధాలతో ప్రజలకు అండదండగా నిలబడుతూ ఎప్పటికప్పుడు ప్రజల శ్రేయస్సు లక్ష్యంగా ప్రజల సమ స్యలను వెలెత్తి చూపుతూ అనుక్షణం ప్రజల్లో ఉండే విశాలాంధ్ర పత్రిక మరింత ముందుకు వెళ్లి మరింత ప్రజాదరణ పొందాలని ఆకాంక్షించారు. ఈ సంద ర్భంగా నియోజకవర్గంలో ప్రజలకు విశాలాంధ్ర పాఠకులకు శుభాకాంక్షలు తెలిపారు.

రెవెన్యూ వసూళ్లను వేగవంతం చేయండి: కమిషనర్

విశాలాంధ్ర బ్యూరో- నెల్లూరు: నెల్లూరు నగరపాలక సంస్థ పరిధిలోనిఅన్ని సచివాల యలలో ఆస్తి పన్ను, తాగునీటి కొళాయి పన్ను వసూళ్లను వేగవంతం చేసి నిర్దేశించిన లక్ష్యాలను100శాతం పూర్తి చేయాలని కమిషనర్ సూర్య తేజ ఆదేశించారు. స్థానిక 7వ డివిజన్ నందుఅరుణాచలం వారి వీధి, రైతు బజార్, జయ ప్రకాష్నగర్ సచివాలయాల పరిధిలో కమిషనర్ శుక్రవారం పర్యటించారు. డివిజన్ పరిధిలో అనధికారికంగా ఏర్పాటు చేసిన ఫ్లెక్సీలను వెంటనే తొలగిం చాలని టౌన్ ప్లానింగ్ అధికారులను ఆదేశించారు. డివైడర్లకు, కార్పొరేషన్ ఆధ్వర్యంలోని ఇతర నిర్మాణా లకు అవసరమైన రంగులు వేయించేందుకు చర్యలు తీసుకోవాలని ఇంజనీరింగ్ విభాగం అధికారులకు సూచించారు. స్థానిక తడికల బజారు కూడలిలోని అన్న క్యాంటీన్ ను కమిషనర్ సందర్శించారు ఈ సందర్భంగా క్యాంటీన్లో అందుతున్న అల్పాహారం నాణ్యతను పరిశీలించారు. రోడ్ల పక్కన శిథిలమైన స్థితిలో వదిలేసి ఉన్న వాహనాలను, నిరుపయోగంగా పడిఉన్న విద్యుత్ స్తంభాలను సంబంధిత డిపార్ట్మెంట్వారికి తెలియజేసి వెంటనే అక్కడి నుంచి తొలగించా ల్సిందిగా కమిషనర్ ఆదేశించారు. భవన నిర్మాణ వ్యర్థాలను రోడ్లపై వేస్తున్న వారిని గుర్తించి జరిమానలు విధించాలని ఆదేశించారు. స్థానిక రైతు బజార్ను సందర్శించి ఆర్.ఓ.వాటర్ ప్లాంట్ పనితీరు, మరుగుదొడ్ల పరిశుభ్రతను పరిశీలించి, ఇతర అంశాలను నిర్వాహకులు, దుకాణదారులు, ప్రజలను అడిగి తెలుసు కున్నారు. అనంతరం స్థానిక ఓవర్ హెడ్ వాటర్ ట్యాంక్ పంపింగ్ స్టేషన్ పనితీరును కమిషనర్ పరిశీలించారు. వాటర్ ట్యాంక్ లోని వాటర్ లెవల్, క్లీనింగ్ డేట్ తదితర అంశాలను పరిశీలించి సిబ్బం దికి వివిధ సూచనలు జారీ చేశారు. డివిజన్ పరిధిలో పారిశుధ్య నిర్వహణ పనులు క్రమం తప్పకుండా పర్యవేక్షించాలని అధికారులు, సచివాలయ కార్యదర్శులను కమిషనర్ ఆదేశించారు. స్థానికంగా ఉన్న పంట కాలువను ఆక్రమిస్తూ జరిగిన భవన నిర్మాణాన్ని గుర్తించిన కమిషనర్ వార్డు ప్లానింగ్ గత కార్యదర్శికి, అనధికార ఫ్లెక్సీల తొలగింపులో నిర్లక్ష్యంగా వ్యవహా రించి నందున వార్డు ప్లానింగ్ ప్రస్తుత కార్యదర్శికి, పన్నుల వసూ ళ్లలో నిర్లక్ష్యంగా వ్యవహ రిస్తున్నందున వార్డు అడ్మిన్ సెక్రటరీకి షోకాజు నోటీసులు జారీ చేయమని ఆదేశించారు. ఈ కార్యక్ర మంలో 7వడివిజన్ కార్పొరేటర్ మాల్యాద్రి, నగర పాలక సంస్థ ఇంజనీరింగ్ విభాగం ఎస్.ఈ. రామ్మోహన్ రావు,ఆరోగ్యశాఖ అధికారిడాక్టర్ చైతన్య, పట్టణ ప్రణాళిక విభాగం అధికారులు, సచివాలయ కార్యదర్శులు పాల్గొన్నారు.

రచయిత్రుల సంఘం ఆధ్వర్యంలో సంక్రాంతి సంబరాలు

విశాలాంధ్ర బ్యూరో- నెల్లూరు:డాక్టర్ ఎస్ ఆర్ కె విశ్వాససాయి స్కూల్ లోశుక్రవారం మాగుంట లే అవుట్ లోనవ్యాంధ్ర రచయిత్రుల సంఘం ఆధ్వర్యంలో సంక్రాంతి సంబరాలు జరిగినాయి ఇందులో సంక్రాంతి భోగి మంట తో మొదలై కృష్ణుడికి ప్రసాదాలు నివేదించి కోలాటం తో సందడి చేశారు. కవితలు పద్యాలు రచయిత్రుల గళం నుంచి వినిపించి ఆనందంగా గడిపారు . నవ్యాంధ్రుల సంఘం అధ్యక్షు రాలు సుభద్రా దేవి మాట్లాడుతూ సంక్రాంతి పండుగ మహిళలకి ప్రత్యేకంగా ఆనందంగా గడిపే అవకాశం ఎక్కువగా ఉంటుంది ఇంటికి చుట్టాలు. అల్లుళ్ళతో సెలవులకి సొంత ఊర్లు వెళ్ళడం కూడా సందడిగా ఉంటుంది కొత్త ఉత్సాహం తెచ్చే ఈ పండుగ మహిళలకి ఆనందం అన్నారు పండుగ విశిష్టత తన కవితలో నరస రాష్ట్ర కార్యదర్శి పాతూరి అన్నపూర్ణవివరించారు. ఈసందడిలో అరుణ. నజ్మ.సుందరి.హర్ష వర్దనీ. ప్రసన్న లక్ష్మి, జయలక్ష్మి నాగేశ్వరమ్మ. శేషమ్మ తదితరులు పాల్గొన్నారు.

గణతంత్ర దినోత్సవ వేడుకలకు పటిష్టమైన ఏర్పాట్లు: కలెక్టర్

విశాలాంధ్ర బ్యూరో-నెల్లూరు : 76 వ గణతంత్ర దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించేందుకు పటిష్టమైన ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్ ఒ. ఆనంద్ అధికారులకు సూచించారు. శు క్రవారం కలెక్టరేట్లోని తిక్కన ప్రాంగణంలో గణతంత్ర దినోత్సవ వేడుకల ఏర్పాట్లు గురించి సన్నాహక సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ పోలీస్ పెరేడ్ గ్రౌండ్స్ పరిసరాలను అత్యంత పరిశుభ్రంగా ఉంచాలన్నారు. పెరేడ్ గ్రౌండ్స్ భద్రత కు ప్రాధాన్యమిచ్చి పోలీస్ శాఖ జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వ అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను తెలిపే శకటాలను అందంగా,విజ్ఞానదాయకంగా తయారుచేసి ప్రదర్శించాలన్నారు. అలాగే వేడుకలకు హాజరయ్యే ప్రముఖులకు అల్పాహారం, ఇతర అవసరాలను గుర్తించి అందించాలన్నారు. పోలీస్, సాయుధ దళాలు, ఎన్సిసి సంయుక్తంగా కృషి చేసి కవాతు ప్రదర్శనలివ్వాలని కోరారు. అదేవిధంగా విద్యుత్ అంతరాయం లేకుండా చూడాలని విద్యుత్ అధికారులకు సూచించారు. సాంస్కృతిక కార్యక్రమాలు అందరినీ ఆకట్టుకునే విధంగా నిర్వహించేందుకు విద్యార్థులకు తగిన తర్ఫీదు నివ్వాలన్నారు. ఉద్యోగులకు అందించే మెరిట్ సర్టిఫికెట్లకు తగు ప్రతిపాదనలను నిర్ణీత సమయంలోగా పంపాలన్నారు. ఈ సమావేశంలో నెల్లూరు నగర పాలక సంస్థ కమిషనర్ సూర్య తేజ, డిఆర్ఓ ఉదయ భాస్కర్ రావు,ఆర్డిఓ అనూష,డిఇవో ఆర్. బాలాజీ రావు, జిల్లా వ్యవసాయాధికారి సత్యవాణి, డిఆర్డిఏ, హౌసింగ్, ఏపిఎంఐపి పీడీలు నాగరాజ కుమారి, వేణుగోపాల్, శ్రీనివాసులు, డిటిసి చందర్, డిపివో శ్రీధర్ రెడ్డి, డిసిఒ గురప్ప, ఇరిగేషన్, ఆర్ అండ్‌బి, ఆర్డబ్ల్యూఎస్, ఎస్.ఇ లు దేశ్ నాయక్, గంగాధర్, వరప్రసాద్, జిల్లా హార్టికల్చర్ అధికారి సుబ్బారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

పార్టీ శాశ్వత సభ్యత్వం తీసుకున్న టిడిపి నేతలు

విశాలాంధ్ర-మనుబోలు: రాష్ట్ర తెలుగుదేశం పార్టీ పిలుపుమేరకు శాశ్వత సభ్యత్వం టలక్ష రూపాయలు ఊ తీసుకున్న తెలుగుదేశం పార్టీ నాయకులను రాష్ట్ర మాజీ మంత్రివర్యులు సర్వేపల్లి శాసనసభ్యులు సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి అభినందించి ప్రశంసిం చారు. నెల్లూరు గాంధీ నగర్ పార్టీ కార్యాలయంలో సర్వేపల్లి శాసన సభ్యులు సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి చేతులు మీదుగా శుక్రవారం ఏకాదశి పర్వదినం పునస్కరించుకుని సభ్యత్వం అందు కున్నారు. మనుబోలు మండల పార్టీ అధ్యక్షుడు గాలి రామకృష్ణారెడ్డి. సీనియర్ నాయకులు పొన్నూరు రామకృష్ణయ్య. కసుపూరు కాలువ ప్రాజెక్టు కమిటీ చైర్మన్ వద్దినేని మస్తాన్ నాయుడు. కరియావుల మధు నాయుడు.సాని వెంకటరమణయ్య. సూరిశెట్టి నాగేశ్వర రావు.దందు చంద్రశేఖర్ రెడ్డి శాశ్వత సభ్యత్వం తీసుకున్న వారిలో ఉన్నారు.

న్యాయవాదులపై దాడులను ఖండిస్తూ నిరసన

విశాలాంధ్ర- ఉదయగిరి: రాష్ట్రంలో న్యాయవాదులపై పోలీసులు చేస్తున్న దాడులపై స్థానిక జూనియర్ సివిల్ జడ్జి కోర్టు ఆవరణంలో బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో శుక్రవారం నిరసనలు తెలిపారు, ఈ సందర్భంగా బార్ అసోసియేషన్ సభ్యులు మాట్లాడుతూ గుంటూరు జిల్లా పొన్నూరు బార్ అసోసియేషన్ సభ్యులు బేతాళ ప్రకాష్ రావు పై పోలీసులు చేసిన దాడిని ఖండిస్తున్నామని తెలిపారు గుంటూరు టౌన్ సి.ఐ.ఎస్.ఐ పోలీస్ సిబ్బంది ప్రకాష్ రావు ను తీవ్రంగా కొట్టి మానసికంగా హింసించారని తెలిపారు రాష్ట్రంలోని అనేక ప్రాంతాలలో ఉన్న లాయ ర్లను పోలీసులు చులకనగా చూస్తూ పోలీస్ స్టేషన్ లలో సివిల్ కోర్టు వివాదాలను పరిష్కరిస్తూ లాయర్లను ఇబ్బందులు గురి చేస్తున్నా రన్నారు ఈ దాడులను తీవ్రంగా న్యాయవాదుల పై దాడులు మా హక్కులను కాలరా యడమేనని విమర్శించారు. రాష్ట్ర ప్రభుత్వాలు తగిన భద్రత కల్పించాలని వారు డిమాండ్ చేశారు. రాజ్యాంగ బద్ధమైన సూచన లను పెడదారిన పట్టించడం సరికాదని రాజ్యాంగ విరుద్ధమైన కార్యకలాపాలు అరికట్టాలని పోలీసులు న్యాయవాదులకు సరైన గౌరవం ఇచ్చి ఒకరి నొకరు సహకరించుకోవాలని కోరారు లాయర్లు నిరసన నల్లబ్యాడ్జీలు ధరించి నిరసన చేశారు కార్యక్ర మంలో ఉదయగిరి బార్ అసోసి యేషన్ ప్రెసిడెంట్ కే సుధాకరరావు ,వైస్ ప్రెసిడెంట్ ఎస్ కే జమీర్ భాష, జనరల్ సెక్రటరీ తిరుపతయ్య, సెక్రెటరీ నాగార్జున ఎగ్జిక్యూటివ్ మెంబర్స్ అశోక్, మాజీ బార్ అసోసియేషన్ ప్రెసిడెంట్ రామారావు బార్ సభ్యులు శోభాన్ భాష , మహేంద్ర బాబు ,మస్తాన్ ,సుజాత కె. ప్రభుదాస్ పాల్గొన్నారు

కార్పొరేషన్ రుణాలకు దరఖాస్తులఆహ్వానం

విశాలాంధ్ర-బిట్రగుంట: బిసి, ఈడబ్ల్యూఎస్, కాపు, కమ్మ, బ్రాహ్మణ కార్పొరేషన్ల ద్వారా రుణాలు పొందేందుకు అర్హులైన అభ్యర్థులు ఈనెల 16వ తేదీ లోపు దరఖాస్తు చేసుకోవాలని బోగోలు మండల పరిషత్ అభివృద్ధి అధికారి సుబ్రహ్మణ్యం శుక్రవారం ఒకప్రకటనలో తెలిపారు. అభ్యర్థులు 21సంవత్సరాలనుండి 60సంవత్సరాలలో పువయసు కలిగి ఉండి, కుల ధ్రువీకరణ పత్రం, జనన ధ్రువీకరణ పత్రం, రేషన్ కార్డు, ఆధార్ కార్డు, ఆధార్ తో అనుసంధానం చేయబడిన బ్యాంకు పాసు బుక్కు, రెండు పాస్పోర్ట్ సైజు ఫోటోలు జతచేసి బిఎంఎంఎస్ పోర్టల్ ద్వారా ఆన్లైన్లో దరఖాస్తుచేసుకోవాలని తెలిపారు.

ఘనంగా వైకుంఠ ఏకాదశి వేడుకలు

విశాలాంధ్ర-బిట్రగుంట: ముక్కోటివైకుంఠ ఏకాదశిని శు క్రవారం బోగోలు మండలంలోని వైష్ణవాలయాలలో అంగరంగ వైభవంగా నిర్వహించారు. పండుగ పర్వదినాన్నిపురస్కరించుకొని కావలి శాసన సభ్యుడు దగుమాటి వెంకటకృష్ణారెడ్డి నియోజకవర్గం లోని, కావలి బృందావనం కాలనీ, బోగోలు మండలం కొండ బిట్రగుంటలోని శ్రీ ప్రసన్నవెంకటేశ్వరస్వామి దేవస్థానాలన ుదర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ నూతన సంవత్సరంలో స్వామివారి కృప వలన ప్రజలందరూ అష్టైశ్వర్యాలతో, సుఖ సంతోషాలతో తులతూగాలని భగవంతుని ప్రార్థించానన్నారు. పై కార్యక్రమంలో ఆయన వెంట కొండ బిట్రగుంట ఆలయ ఈవో రాధాకృష్ణ, దేవస్థానం మాజీచైర్మన్ శ్రీరామ్ మాల్యాద్రి, మండలకన్వీనర్ మాలేపాటి నాగేశ్వరరావు, ప్రవాస భారతీయులు కృష్ణకుమార్ దంపతులు, బిజెపినాయకులు గుండ్లపల్లి భరత్ కుమార్, జనసేన నాయకులు అలహరి సుధాకర్, పలువురు తెలుగుదేశం పార్టీ నాయకులు తదితరులు ఉన్నారు.

గ్రామోత్సవంలో పెనుశిలలక్ష్మీ నరసింహ స్వామి

విశాలాంధ్ర-రాపూరు: రాపూరు మండలంలోని ప్రముఖ పుణ్య క్షేత్రమైన శ్రీ పెనుసిల లక్ష్మీనరసిం హస్వామి అనుబంధ దేవాలయం అయిన గోనుపల్లి గ్రామమునందు వైకుంఠ ఏకాదశి పర్వదినాన శ్రీ చెంచులక్ష్మి ఆదిలక్ష్మి సమేత లక్ష్మీ నరసింహస్వామి గరుడ వాహనంపై భక్తులకు ఉత్తర ద్వారా దర్శనమి చ్చారు ఉభయకర్తలు బెల్లంకొండ వెంకటయ్య శ్రీమతి రాజమ్మ కుమా రులు నిరంజన్ , పెంచలయ్య దేవే రులకు ధూపదీప నైవేద్యాలు సమ ర్పించి అనంతరం అన్నదాన కార్య క్రమాన్ని నిర్వహించారు.